# సీపీఐతోనే సామాజిక న్యాయం



- పేద మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐలో చేరండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి అక్కేపల్లి రమేష్

**ప్రజానావ, నల్లబెల్లి:** పేద మధ్యతరగతి ప్రజలకు సామాజిక న్యాయం జరగాలంటే సీపీఐ పార్టీలో చేరాలని సీపీఐ కార్యదర్శి అక్కపెల్లి రమేష్ పిలుపునిచ్చారు. మామిండ్ల పెద్ద ఐలయ్య అధ్యక్షతన మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా సోమవారం పాల్గొని మాట్లాడుతూ. అణగారిన కులాలు వర్గాల సమస్యలను పాలకవర్గాలు పెట్టుబడి దారీ పార్టీలు పరిష్కరించడం లేదనీ అందువల్లనే దేశంలో విద్యా వైద్యం,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత చేతివృత్తుల, చిన్న మధ్యతరగతి వ్యాపార వర్గాలు, రైతు కూలీలలో అశాంతి అలజడులు తలెత్తుతున్నాయనీ, ఈ సమస్యలు పరిష్కరింపబడాలంటే సామాజిక కులాలు అన్ని వర్గాల ప్రజలు యువకులు సిపిఐ లో చేరాలన్నారు. ఈ దేశంలో 50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ మధ్యలో సంకీర్ణ ప్రభుత్వాలు, 12 సంవత్సరాలు బిజెపి కేంద్రంలో పరిపాలన చేసిన రాష్ట్రంలో 35 సంవత్సరాలు కాంగ్రెస్, మూడుసార్లు తెలుగుదేశం పార్టీ,రెండుసార్లు కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ పరిపాలన కొనసాగించినప్పటికీ, ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదనీ అన్నారు. ఎటువంటి హేతుబద్ధత లేకుండా అగ్రవర్ణాలకు రాజ్యాంగ సవరణ చేసి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చిన మోడీ బిజెపి ప్రభుత్వం 56% ఉన్న బీసీ కులాలకు విద్య, ఉద్యోగ స్థానిక చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించకుండా దేశ సంపదను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అగ్రవర్ణాల పేదలకు పంచకుండా కేవలం 120 మంది అగ్రవర్ణ కార్పొరేట్లకు మాత్రమే కట్టబెడుతున్నాడన్నారు. వ్యవసాయ రంగం ప్రధాన వనరుగా ఉన్న భారతదేశంలో ఉన్న భూమిని కార్పొరేట్లకు కట్టబెట్టడానికే రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చాడన్నారు రైతాంగం నుండి వ్యతిరేకత రావడం వల్ల రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన పరోక్షంగా రైతులకు వ్యతిరేక విధానాలనే అమలు చేస్తున్నారన్నారు. రైతులు పండించిన ఉత్పత్తులను సకాలంలో కొనడానికి సీసీఐ మార్క్ పేడ్ లాంటి సంస్థలను బలోపేతం చేయకుండా అనేక షరతులతో రైతాంగ పంటలను కొనుగోలు చేస్తూ అమెరికాతో ఇతర అభివృద్ధి చెందిన దేశాల పంట ఉత్పత్తులను ఎలాంటి సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.యూపీఏ ప్రభుత్వంలో మద్దతుగా ఉన్న వామపక్ష పార్టీలు ఈ దేశంలో స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, సమాచార హక్కు చట్టం అటవీ హక్కుల చట్టం వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవడానికి ఎంతో కృషి చేశాయని అన్నారు ఈ చట్టాలు రావడం జరిగిందన్నారు కానీ నేడు మోడీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీలకు అనుకూలమైన ఈ చట్టాలను రద్దు చేయడానికి పూనుకున్నాడని అన్నారు. అదేవిధంగా సకలజనుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర సాధన ముఖ్యమని చెప్పిన కేసీఆర్ అధికారం మీదికి వచ్చిన తర్వాత అన్ని హామీలను విస్మరించడం వల్లనే తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టి అధికారం లోపలికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీ రిజర్వేషన్లు విద్యా వైద్యం ఉద్యోగాలు ఉపాధి అవకాశాలను పట్టించుకోకుండా దాటవేస్తుందన్నారు. రాష్ట్రంలో సింగరేణి కార్మికులు, ఆర్టీసీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు ఆందోళన బాట పట్టారని కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయన్నారు. ప్రైవేటీకరణ చేయుడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయన్నారం. పైగా కార్మికుల హక్కులను కాలరాసే విధంగా మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్టులను తెచ్చిందన్నారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలోని గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ లకు మినిమం వేజెస్ ఇవ్వకుండా ప్రభుత్వం వారి శ్రమను దోపిడీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు మినిమం వేజెస్ చట్ట ప్రకారం 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలన్నారు. ఆఫ్ లైన్ లో పని చేస్తున్న కార్మికులను తక్షణమే ఆన్లైన్ కార్మికులుగా నమోదు చేయాలని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా బట్టు సాంబయ్యను, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా కడియాల క్రాంతి కుమార్, మద్రి రమేష్ లను, ఏఐటీయూసీ మండల కార్యదర్శిగా పార్టీ సహాయ కార్యదర్శిగా కందిక రమేష్, ను చేతివృత్తుదారుల మండల కార్యదర్శిగా ఓదెల రవిని, రైతు సంఘం మండల కార్యదర్శిగా మామిండ్ల పెద్ద ఐలయ్యను, నల్లబెల్లి గ్రామ పార్టీ కార్యదర్శిగా కనకం సాల్మను, సహాయ కార్యదర్శిగా మద్రి రమేష్, ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కోర్నేలు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త





**ప్రజానావ, పాములపాడు:** పాములపాడు మండలంలోని, బానకచర్ల గ్రామంలో సుంకుల. రామలింగమ్మ, సుంకుల.రామారావు ల పేద కుటుంబానికి 3 లక్షల రూపాయల నిధులతో పి4 (పబ్లిక్-ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) క్రింద బంగారు మార్గదర్శకులు అంతర్జాతీయ సమాజ సేవకుడు & సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు నిర్మించిన నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, దాత కుటుంబ సభ్యులతో కలిసి నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య శిలాఫలకాన్ని ఆవిష్కరించి, గృహాన్ని రిబ్బన్ కటింగ్ చేసి, ఘనంగా ప్రారంభించడం జరిగింది. మొదట ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు బంగారు మార్గదర్శి సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, ఆమె తల్లి వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రికగా చెప్పుకొనే పి4 ద్వారా నియోజకవర్గంలో బంగారు కుటుంబాలుగా గుర్తించబడిన వ్యక్తులు, వారి పరిసర ప్రాంతాలలో నిరుపేదలైన వ్యక్తులను గుర్తించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలపడం జరిగింది. అలాగే కార్యక్రమంలో లబ్దిదారులైన సుంకుల.రామారావు మాట్లాడుతూ గ్రామంలో అత్యంత పేదరికం అనుభవిస్తున్న నా కుటుంబాన్ని గుర్తించి, మాకు నూతన గృహాన్ని నిర్మించి ఇచ్చిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు కి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, అంతర్జాతీయ సమాజం & హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు లకు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి, అభినందనలు తెలియజేసి, ఘనంగా సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ప్రారంభించడం. బానకచర్ల, వేంపెంట గ్రామాల కార్యక్రమాల అనంతరము నందికొట్కూరు నుండి వచ్చిన నాయకులకు, మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులందరికీ, మండల నాయకులకు, గ్రామాల నాయకులను, వచ్చిన వారందరికీ సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు విందు భోజనము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ & మండల కన్వీనర్ మాండ్ర. సురేంద్రనాథ్ రెడ్డి, తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎస్సై- పి.తిరుపాలు, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, పిహెచ్సి వైద్యాధికారిణి ఇ.వి.నాగలక్ష్మి దేవి, డిటి-పఠాన్ బాబు, ఉపాధి హామీ ఏపీఓ- జయంతి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ-ఎస్. సువచ్చల, పిఆర్ జెఈ- బి.వి.ఎన్.రాఘవేంద్రప్రసాద్, మండల కన్వీనర్- జీ.రవీంద్ర రెడ్డి, వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, శేఖర్, హరీనాథ రెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వరరావు, పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు, వెంకటేష్ రెడ్డి, రాము, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్ కరీం బాషా, రుద్రవరం సురేష్, ఇస్కాల ఏర్వ.నాగలక్ష్మిరెడ్డి, జూటూరు నాయిని మధు, పూసల కృష్ణ, మల్లీశ్వరరెడ్డి, పీఏ-మద్దిలేటి, హెల్త్ సూపర్వైజర్ మల్లికార్జున, హెల్త్ సిబ్బంది హరికృష్ణ, పుల్లయ్య, వేంపెంట నాయకులు ఎంపీటీసీ బోనాల నాగ లక్ష్మమ్మ, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రెడ్, మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, మాజీ ఎంపీటీసీ శివకుమార్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, బొమ్మ రాజేశ్, వేమా రెడ్డి, రమేష్ రెడ్డి, రత్నాకర్, చిన్నస్వామి ఆచారి, బాలకృష్ణ, కిరణ్, యెర్రసాని రాము, కుటుంబరావు, బోనాల భాస్కర్, చిరంజీవి గౌడ్, మధుసూదన్ గౌడ్, సుంకన్న, నెంబర్ లక్ష్మన్న, గాండ్ల.సుబ్బారావు, ముద్దపాటి ప్రసాద్, రాముడు, నాగేశ్వర నాయక్, రామచంద్రుడు, నారాయణ, చిన్న హుస్సన్నయ్య, సిరిగిరి ప్రసాద్, మద్దూరు ప్రసాద్, నులక చంద్ర, జనసేన శేషు, శ్రీధర్, ఎల్లసుబ్బడు తదితరులు పాల్గొన్నారు.

# టీచింగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

## కలెక్టర్ కు వినతిపత్రం



**ప్రజానావ, నల్లగొండ :** జిల్లాలోని బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అయిన నైట్ వాచ్మెన్, కుక్ మరియు కమాటి, హెల్పర్ పోస్టులకు సిబ్బందిని తక్షణమే నియమించాలని ఎస్సి, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మరియు బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి లు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అనేక బీసీ సంక్షేమ వసతి గృహాలలో టీచింగ్, మరియు నైట్ వాచ్మెన్ లేకపోవడం వల్ల కాలేజీ విద్యార్థులు రాత్రి 11 గంటల వరకు రోడ్లమీద తిరగడం మరియు చిన్న పిల్లల హాస్టల్లో నైట్ వాచ్మెన్ లేకపోవడం వల్ల విద్యార్థులకి రక్షణ కరువైందన్నారు. అదేవిధంగా వసతి గృహాల్లో సరిపడ కుక్, కమాటి సిబ్బంది లేకపోవడం వల్ల విద్యార్థులకు సమయానికి మెనూ అందించలేకపోతున్నారని, కాబట్టి తక్షణమే నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ సంక్షేమ వసతి గృహాలలో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించి వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బిసి విద్యార్ది సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ, వెంకన్న, రాజు, సతీష్ ముదిరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జూదంపై పోలీసుల కఠిన చర్యలు



**ప్రజానావ, కర్నూల్:** పెద్దకడబూరు మండలంలో పేకాట మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గవిగట్టు గ్రామ శివారులో 'అందర్ బహార్' జూదం జరుగుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. దాడిలో బోయ జయరామిరెడ్డి సహా మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 52 పేక ముక్కలు, రూ. 7,100 నగదు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడుతూ, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు సమాజానికి హానికరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# మేడేను జయప్రదం చేయండి

## సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు



**ప్రజానావ, చిలుకూరు:** ప్రపంచ కార్మికుల పండుగ రోజు అయిన మే 1న మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని సోమవారం చిలుకూరు మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయం డిఎన్ భవనంలో కస్తూరి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1881లో అమెరికా నడిబొడ్డున చికాకో నగరంలో లక్షలాది మంది కార్మికులు ప్రాణాలర్పించి రక్తం చిందించి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను హరించి వేస్తూ 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా విభజించి 12 గంటలు పనిని పొడిగిస్తూ కార్మికుల శ్రమను దోపిడీనీ తెరలేపారని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న మతతత్వ బిజెపి పార్టీని గద్దె దిగేవరకు పోరాడాలని అన్నారు. రాజకీయ పార్టీల పేరుతో సంఘాలను విడదీస్తూ వారి పబ్బం గడుపుతున్నారని కార్మికులంతా వారి కుట్రలను పసిగట్టి అన్ని సంఘాలు, సంఘటితమై తమ హక్కులు సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. లిఈ సమావేశంలో చిలుకూరు మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్కె సాయిబెల్లి, కే వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడాల రాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, శీలవేరి ఆంజనేయులు తాలూరి వెంకటయ్య, దొడ్డ నాగేశ్వరావు, కస్తూరి సత్యం, అలివేలు, పెద్ద మల్లయ్య, కోడరీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే పెట్రోల్ సరఫరా చేయాలి



**ప్రజానావ, చౌడేపల్లి:** చౌడేపల్లి లో ప్రభుత్వ నిబంధనల మేరకు పెట్రోల్ డీజిల్‌ను సరఫరా చేయాలని ,తాసిల్దార్ పార్వతి అన్నారు. సోమవారం స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో సోదాలు నిర్వహించారు, ప్రస్తుత పరిస్థితులలో పెట్రోల్ బంకులు నిలువలు ఉండాలని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు, ముఖ్యంగా క్యాన్లు బాటిళ్లకు పెట్రోల్ డీజిల్ ఇవ్వరాదన్నారు, ప్రభుత్వం చెప్పిన విధంగా వాహనాలకు పెట్రోల్ పట్టాలని ఆమె సూచించారు. కారుకు 15 లీటర్లు ,లారీకి 50 లీటర్లు, బస్సుకు 100 లీటర్లు ,స్కూటర్కు రెండు లీటర్లు పెట్రోలు డీజిల్ను పట్టాలని ఆమె నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు, అనంతరం పెట్రోల్ పంపును తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భరత్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ పై తగు జాగ్రత్తలు

## ఆయిల్ పాము తోటలను పరిశీలించిన ఉద్యాన అధికారి షేక్ నసీమా



**ప్రజానావ, మిర్యాలగూడ :** వేసవిలో ఆయిల్ పాము రైతుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ ఉద్యన అధికారి షేక్ నసీమా అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఆయిల్ పామ్ రైతు రుషిరెడ్డి కాంతారెడ్డి గోవిందమ్మ (ఆదర్శ రైతు) 6.00ఎకరాలు ఆయిల్ పామ్ తోట, మరియు దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామంలో నాణిక్య నాయక్ 4.00 ఎకరాల ఆయిల్ పామ్, సునీత 1.00 ఎకరం ఆయిల్ పామ్ తోటను సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవిలో ఆయిల్ పాము పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు అవగాహన కల్పించి, వేసవిలో ఆయిల్ పామ్ తోటలను అధిక ఉష్ణోగ్రతల బారి నుంచి కాపాడేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక ఆదాయం పొందవచ్చు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి హామీ



**ప్రజానావ, బెల్లంపల్లి:** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మున్సిపల్ అధికారులు పట్టణంలోని కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 19వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ కాంపెల్లి శ్రీనివాస్ ద్వారా వ్యాపారస్తుల ఇబ్బందులు నాయకుల దృష్టికి రాగా, సీనియర్ నాయకులు దావ రమేష్ మరియు పలువురు కౌన్సిలర్లు మార్కెట్‌ను సందర్శించారు. స్థానిక అంబేద్కర్ భవనంలో హోల్‌సేల్ వ్యాపారం సాగుతుండటంతో, మార్కెట్ యార్డులోని చిన్న వ్యాపారస్తులకు గిరాకీ తగ్గి అప్పుల బారిన పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ మరియు కాంగ్రెస్ నాయకులు సానుకూలంగా స్పందిస్తూ.. అంబేద్కర్ భవనంలోని హోల్‌సేల్ వ్యాపారస్తులను మార్కెట్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకుంటామని, అందరికీ మార్కెట్ లోనే హోల్‌సేల్, రిటైల్ ధరలకు సరుకులు అందుబాటులో ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంకర్ సింగ్, మత్తమరి రాయమల్లు, నిజాముద్దీన్, వంశీ, కుమారస్వామి, శ్రావణ్ కుమార్, నాయకులు నీలి కృష్ణ, పీక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

